


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 06-03-2019 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 42 సంచిక : 152 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ప్రభుత్వం పనిచేయకుంటే ప్రజలు
# ప్రశ్నిస్తున్నారు

- సమాజాన్ని బలోపేతం చేస్తున్నారు
- ప్రజల్లో ఈ ధోరణి బాగా పెరిగింది
- అన్నపూర్ణ ధామ్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ
- ప్రధాని నరేంద్ర మోదీ



గాంధీనగర్: ప్రతి పని ప్రభుత్వమే చేయాలని కోరుకునే ధోరణి ఈ మధ్యకాలంలో ప్రజల్లో పెరిగిపోయిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమ ప్రభుత్వం సమాజాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో అత్యధిక సామాజిక కార్యక్రమాలను చేపడుతోందని వెల్లడించారు. గుజరాత్ పర్యటనలో భాగంగా ఆయన గాంధీ నగర్ జిల్లాలో కొత్తగా నిర్మించిన అన్నపూర్ణ ధామ్ ఆలయంలో ప్రాణ ప్రతిప్రతిష్ఠ చేశారు. ఆ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వమే అన్నీ చేయాలని ఆశించే ధోరణి ప్రజల్లో ఈ మధ్యకాలంలో పెరిగిపోయింది. ఆ పనులు ప్రభుత్వం చేయకపోతే వాటిపై సమాధానం చెప్పాలని కోరుకుంటున్నారు. ఇది మన సమాజంలో ఉన్న సంప్రదాయం కాదు అని ఆయన అభిప్రాయపడ్డారు. గతంలో సమాజమే గో శాలలు, ధర్మశాలు, చెరువులు, గ్రంథాలయాలు వంటివి నిర్మించేదన్నారు. రానురాను తరువాయి 2లో..

### బాలాకోట్ వైమానిక దాడులపై రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ మాట



చెన్నై: పాకిస్తాన్ భూభాగంపై ఉన్న బాలాకోట్ పట్టణ సమీపంలో జైషె మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన శిక్షణ శిబిరాలపై భారత వైమానిక దళం చేసిన దాడులపై రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తొలిసారిగా నోరు విప్పారు. బాలాకోట్ వైమానిక దాడులకు సంబంధించిన సాక్ష్యాధారాలను బహిర్గతం చేయాలని, ఈ దాడుల్లో హతమైన ఉగ్రవాదుల సంఖ్య ఎంతో వెల్లడించాలని కాంగ్రెస్ సహా పలు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు డిమాండ్ చేస్తున్న సమయంలో.. నిర్మలా తరువాయి 2లో..

### ఉరి నుంచి తప్పించి భారీ పరిహారం..



న్యూఢిల్లీ: మహారాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నుంచి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఒక హత్యకు సంబంధించి తప్పుడు కేసులు బనాయించి, ఉరిశిక్ష కూడా పడిన ఆరుగురు వ్యక్తులను నిర్దోషులుగా అత్యున్నత న్యాయస్థానం సోమవారం ప్రకటించింది. వారికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున పరిహారం కూడా ఇవ్వాలని జస్టిస్ ఏకే సిక్రి సారథ్యంలోని బెంచ్ మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తరువాయి 2లో..



## సమాచార చౌర్యంపై ఏపీ కేబినెట్ భేటీలో కీలక చర్చ!

అమరావతి: ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఎజెండా అంశాలతో పాటు రాజకీయ అంశాలపైనా ఈ భేటీలో కీలక చర్చ జరిగింది. తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలపై చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. కేవలం కోర్టుల్లో కేసులు వేసి ఊరుకోకుండా వాటిని ఫాలో అప్ చేసి ఎట్టి పరిస్థితుల్లో వాటిని సాధించే దిశగా దిశానిర్దేశం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఎద్దడి లేకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై కీలక సూచనలు చేశారు. అలాగే అగ్రిగోల్డ్ వ్యవహారంపైనా కీలక చర్చ జరిగినట్టు సమాచారం. అగ్రిగోల్డ్ ఆస్తులు తరువాయి 2లో..

## ప్రజల డేటాను ఎందుకిచ్చారు?



నెల్లూరు: డేటా చౌర్యం అంశంపై వైకాపా అధినేత జగన్ స్పందించారు. మంగళవారం నెల్లూరులోని ఎస్వీజీఎస్ కళాశాల మైదానంలో జరిగిన వైకాపా సమర శంఖారావ సభలో ఆయన మాట్లాడారు. ప్రజల బ్యాంకు ఖాతాలు, చెక్కుల వివరాలు సీఎం చంద్రబాబుకు తెలుసని, ప్రజల ఆధార్ సమాచారం తరువాయి 2లో..

## అట్టహాసంగా నామినేషన్ల పర్వం

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, శాసన మండలి అబ్యర్ధికి నామినేషన్‌లు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి శ్రీకాకుళం-విజయనగరం - విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలకు సంబందించి ఆఖరి రోజు మంగళవారం నలుగురు అభ్యర్థులు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలక్టర్ కె.బాస్కర్‌కు తమ నామినేషన్లను అందజేశారు. పాలవలస శ్రీనివాసరావు ఒక సెట్, బండారు సన్యాసినాయుడు రెండు సెట్లు, గాది బాలగంగాధర్ తిలక్ ఒక సెట్, నూకల సూర్యప్రకాష్ ఒక సెట్ చొప్పున నామినేషన్లు దాఖలు చేసారు. ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలకు సంబందించి ఈ నెల 25వ తేది నుండి నోటిఫికేషన్ రాగా చివరి రోజు మంగళవారం (మార్చి 05) నాటికి మొత్తం పదిమంది అభ్యర్థులు 21 సెట్ల నామినేషన్లను దాఖలు చేయడం జరిగింది. విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజక వర్గం ఎన్నికలకు మూడు నామినేషన్లు ? - రిటర్నింగ్ అధికారి శ్రీమతి జి.సృజన విశాఖపట్నం స్థానిక సంస్థల నియోజక వర్గం (లోకల్ అథారిటిస్) ఉప ఎన్నికకు సంబందించి ఆఖరి రోజు అయిన మంగళవారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అనకాపల్లి కి చెందిన బుద్దా నాగ జగదీశ్వరరావు మూడు సెట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా కోటవురట్ల మండలానికి చెందిన వంతర వెంకటలక్ష్మి ఒక సెట్, పెందుర్తి మండలానికి చెందిన సుకవాసి అజయ్ ఒక సెట్ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.సృజనకు దాఖలు చేశారు. 6వ తేది బుధవారం నామినేషన్ల స్కృటిని, 8వ తేది నామినేషన్ల ఉపసంహరణ - జిల్లా ఎన్నికల అధికారి కె.భాస్కర్ ఈ నెల 5వ తేదీతో



### ఎన్ని కుట్రలుచేసినా గెలుపు ఆపలేరు



గుంటూరు: డేటా వివాదంపై తెలంగాణ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఏపీ సభాపతి కోడెల శివప్రసాదరావు తప్పుబట్టారు. తెరాస సర్కారు అతిగా స్పందిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంపై ఆయన గుంటూరులో మీడియాతో మాట్లాడారు. ఇదే సమయంలో తాను నరసరావుపేట పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తారన్న ప్రచారాన్ని కొట్టిపారేశారు. తనకు దిల్లీ రాజకీయాలపై తరువాయి 2లో..






# సిఎం సమక్షంలో టీడీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం



సింహాచలం : 72వ వార్డు పరిధి సింహాచలం వాస్తవ్యులు మాజీ ఎమ్మెల్యే కర్రి సీతారాం ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబునాయుడు సమక్షంలో మంగళవారం టీడీపీపార్టీ తీర్థం పుచ్చుకున్నారు .గతంలో సింహాచలం గ్రామ సర్పంచిగా మరియు కాంగ్రెస్ తరుపున భీమిలీ ఎమ్మెల్యేగా పని చేశారు. తదనంతరం వైస్సార్సీపీలో చేరిన ఆయన పార్టీలో సముచితస్థానం ఇవ్వట్లేదంటూ పార్టీని బహిరంగంగా విమర్శించి కొన్నాళ్లుగా పార్టీకి దూరంగా ఉంటూ పార్టీకి రాజీనామాచేసారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయన అభిమానులు కార్యకర్తలు అభీష్టం మేరకు ఆయన టీడీపీ వైపు మొగ్గు చూపుతూ మంగళవారం గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీఎం సమక్షంలో అయన అభిమానులు, కార్యకర్తలతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు . ఈ సంధర్భంగా ఆయన వెంట సింహాచలం సీనియర్ టీడీపీ నాయకుడు గుసిడి శంకరరావు, టీడీపీ నాయకులు, కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ కర్రి స్వామి ఇతరులు పాల్గొన్నారు.

# మేథాదక్షిణామూర్తికి విశేష పంచామృతాభిషేకం

## శారదాపీఠంలో శ్రీచరణులు



విశాఖపట్నంః జగద్గురు శంకరాచార్య విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు శివరాత్రి పర్వదినం సందర్భముగా పీఠ ప్రాంగణంలో శ్రీ మేధాదక్షిణామూర్తికి విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు. రాత్రి 10 గంటలకు ప్రారంభమైన పంచామృతాభిషేకం తెలవారురఝాము వరకు పండితులు 11 రుద్రనమకముల పఠిస్తుండగా పూజ్యస్వామిజీ స్వయంగా ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి శిలాదేవాలయంలో పూజ్యస్వామీజి జ్యోతిర్లింగార్చన అత్యంత ఘనంగా నిర్వహించారు. తదుపరి శ్రీ దాసాంజనేయ స్వామివారి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించు రుద్రహెూమంలో పాల్గొని అనుగ్రహభాషణ చేస్తూ శివుడికి ప్రతిరూపమైన శ్రీ మేధాదక్షిణామూర్తి పంచామృతాభిషేకం భక్తి శ్రద్దలతో తిలకించి, జ్యోతిర్లింగార్చన మరియు రుద్రహెూమంలో పాల్గొనిన మీరందరు ఎంతో ధన్యులని, ఎందుకంటే శంకరుడుని బోళ శంకరుడు అంటారు అటువంటిది అందరు రాత్రంత జాగారం చేసిన వారు కాబట్టి మీ అందరికి ఆ శంకరుడివి, శ్రీ శారదా చంద్రమౌళేశ్వరుల అనుగ్రహం ఎల్లవేళలా ఉంటాయని తెలియజేసారు. అనంతరం భక్తులకు స్వామీజి తీర్థప్రసాదాలు వితరణ చేసారు. ఈ కార్యక్రమలను ఉత్తరపీఠాధిపతి బాలస్వామి పర్యవేక్షించారు. వై.ఎస్. ఆర్.సి.పి నాయకులు అవంతి శ్రీనివాస్, పీఠం ట్రస్టీలు ఆర్.శ్రీనివాస్, చాగంటి ప్రకాశ రావు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం బ్రహ్మ మూహూర్తమున పూజ్యస్వామిజీ, శిష్యులతో మరియు భక్తులతో కలసి సముద్ర స్నానమును ఆచరించి మరల పీఠమునకు తిరిగి వచ్చారు.

## పోలియో రహిత జిల్లాగా

# విశాఖను తీర్చిదిద్దాలి



విశాఖపట్నం: పోలియో రహిత జిల్లాగా విశాఖను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కె.భాస్కర్ అధికారులను ఆదేశించారు. అందుకు తగ్గట్టుగా ప్రణాళికలు రూపొందించి క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు పర్చాలని అధికారులకు ఆయన సూచించారు. మంగళవారం కలెక్టర్ అద్యక్షతన కలక్టరేట్లో జిల్లా టాస్కుఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 10 న దేశ వ్యాప్తంగా జాతీయ ఇమ్యునైజేషన్ డే ను పాటిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఈ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా అమలుపరుస్తూ జిల్లాలో గుర్తించి 4 లక్షల 47 వేల 264 ఐదేళ్ల లోపు పిల్లలు అందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఇందుకు జిల్లా వ్యాప్తంగా 3 వేల 786 పోలియో బూత్లను, 123 ట్రాన్సిట్ బూత్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి తిరిగేందుకు 7 వేల 572 టీమ్లను, 168 మొబైల్ టీమ్లను, 15 వేల 144 వేక్సినేటర్లను, 379 మంది సూపర్ వైజర్లను నియమించడం జరిగిందన్నారు. ఆయా టీమ్లు, వేక్సినేటర్ల సహాయంతో జిల్లా వ్యాప్తంగా అర్హులై పిల్లలు అందరికీ పోలియోచక్కలు అందేలా చూడాలని అధికారులను ఆయన ఆదేశించారు.

జిల్లాలో 532 హై-రిస్కు ఏరియాలను గుర్తించడమైనదని, ఈ ప్రాంతాల్లో 15 వేల 746 మంది ఐదు సంవత్సరాల్లోపు పిల్లలు ఉన్నారని, ఈ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ ఇమ్యునైజేషన్ కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. పంచాయితీరాజ్, విద్యా, విద్యుత్ , స్త్రీ, శిశు సంక్షేమం, మున్సిపల్, ఐ.టి.డి.ఏ., రవాణా తదితర శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. రోటరీ, లైన్స్ క్లబ్, ఇండియన్ మెడికల్ అసోషియేషన్ తదితర స్వచ్ఛంధ సంస్థలతో పాటు పోర్టు, నేవీ, స్టీల్ ప్లాంట్ అధికారులు కూడా ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు సహకరించాలని ఆయన కోరారు.

# ఎన్నికల్లో అక్రమాలకు తావివ్వం

## జెసి-2 సీతారామారావు



విజయనగరం: ఎన్నికల్లో అక్రమ మద్యం, ధనం, గిఫ్టులు తరలించే కార్యక్రమాలు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్-2 జె.సీతా రామారావు అన్నారు. మంగళవారం కలక్టరేట్లో స్టాటిక్ సర్వెలెన్స్ బృందం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను తూ.చ. తప్పకుడా పాటించాలన్నారు. ప్రశాంతంగా, పారదర్శకంగా, స్వేచ్ఛా యుతంగా ఎన్నికలు జరగడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్క వాహనంపై నిఘా పెట్టాలని సూచించారు. సమస్యాత్మక, హేమ్లెట్ ప్రాంతాల్లో అక్రమ మద్యం, డబ్బు రవాణా జరుగుతుందని, వాటి నివారణకు చర్యలు తీసుకుని వీడియోకూడా తీయాలన్నారు. వీడియోలో తేదీ, సమయం, ప్రాంతం తదితర వివరాలుండాలన్నారు. జిల్లా, రాష్ట్ర బోర్డర్ఎసలో చెక్పోస్టులు పెట్టాలని తెలిపారు. అభ్యర్థిగాని, ఏజంట్, పార్టీ స్టిక్కర్ వాహనంలో 50వేల రూపాయలకంటే పైబడి ఉన్నా, పోస్టర్లు, ఎన్నికల సామాగ్రి, మందులు, లిక్కర్ విలువగలవి 10వేలకు మించి ఉన్నా మేజిస్ట్రేట్ అధికారాలు ఉన్న వారి సమక్షంలో వాహనాన్ని సీజ్ చేయాలని, రోజువారి నివేదికలు ఇవ్వాలని తెలిపారు. శాసన సభకు 26 లక్షలు, పార్లమెంటు స్థానానికి 70 లక్షలు మించి ఖర్చుచేయరాదని పేర్కొన్నారు. ఎక్స్పెండేచర్ టీమ్, సర్వెలెన్స్ టీమ్, మండల టీమ్ ఉంటాయని అవి సపోర్టింగ్గా వ్యవహరిస్తాయని చెప్పారు. ర్యాలీలు, సమావేశాలు వీడియో తీయాలని, వాటి కోసం ఎంత ఖర్చుకు అనుమతి తీసుకున్నారో..ఖర్చు ఎంత అయిందోఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటిస్తున్నారో లేదో పరిశీలించాలని అన్నరు. ఫిర్యాదులు వస్తే ఫ్లయింగ్ స్వాడ్ 24 గంటల్లో నివేదిక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సందేహాలుంటే నోడల్ అధికారి అప్పలనాయుడు సెల్ నెంబరు 91001 09161 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా పరదేశిమాంబ పండుగ

## అన్నసమారాధనకు విశేష స్పందన



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో గల పరదేశిమాంబ పండుగమంగళవారమునాడు అంగరంగవైభవంగా జరిగింది.వేకువజామునుండేభక్తులు అందరూ అమ్మవారిని దర్శించుకున్నారు.స్థానికఎమ్మెల్యే బండారుసత్యనారాయణమూర్తి, జడ్పిటిసి పైలజ గన్నాదరావు, తాజామాజీసర్పంచ్ చుక్క రాము నాయుడు, ఎంపిటిసిసభ్యులు పైల శ్రీనువాసురావు,నిరమ్మఅప్పల నాయుడు,పైలపోతినాయుడు(పెద్దింటి), తెలుగుదేశంపార్టినాయకులు పైలసన్యాశిరావుమాస్టర్ ,రెడ్డిశ్రీనువాసురావు, పైలరామచంద్రరావు,రెడ్డిఎర్నియుడు,రెడ్డి చిన్నాతథితర్లు అమ్మవారినిదర్శించుకొని అమ్మ వారికి ప్రత్యేకపూజలు చేయించారు. అనంతరము మద్యహ్నాంఏర్పాటుచేసిన అన్న సమారాదనకు భక్తులువద్దనుండి విశేష స్పందనలబించింది.చుట్టువక్కలప్రజలు అందరూఉఅన్నానమారాదనకార్యక్రమంలో పాల్గొని అమ్మవారిప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరముఏర్పాటుచేసిన కార్యక్రమాలు ప్రజలునుఎంతగానోఅకట్టుకున్నాయి.

# ఈవీఎం యంత్రాలపై ఓటర్లకు అవగాహన అవసరం



నర్సీపట్నం : రానున్న ఎన్నికల దృష్ట్యా ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన అవసరమని సిబిఎన్ ఆర్మీ, నర్సీపట్నం నియోజకవర్గ టీడీపీ సోషల్ మీడియా ఇన్చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి) అన్నారు. మంగళవారం శారదానగర్లో పోలింగ్ బూత్ వద్ద ఈవీఎం, వివి ప్యాడ్లపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈవిఎం యంత్రాలపై ఓటర్లలందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవీఎం పనితీరు, ఓటు వేయడం, తర్వాత ఎవరికి ఓటు వేశామో తెలుసు కోవచ్చునన్నారు. కావున ప్రతీ ఒక్క ఓటరు ఈ అవగాహన కార్య క్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, ఈవీఎం శిక్షణాధికారులు, ఓటర్లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రభుత్వం పనిచేయకుంటే ప్రజలు ప్రశ్నిస్తున్నారు

ఈ విధానం తగ్గిపోయి, ప్రభుత్వమే ఈ సామాజిక కార్యకలాపాలను నిర్వహించే పాత్రను స్వీకరించిందని పేర్కొన్నారు. ప్రభుత్వం పరిపాలన సంబంధమైన కార్యక్రమాలను పర్యవేక్షించాలి. పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపయోగపడే సామాజిక కార్యక్రమాలను చేపట్టేలా సమాజం బలోపేతం కావాలన్నదే మా ప్రయత్నం అని స్పష్టం చేశారు.

# సమాచార చౌర్యంపై ఏపీ కేబినెట్ భేటీలో కీలక చర్చ!

అమ్మగా వచ్చిన రూ.250కోట్లను రూ.10వేల లోపు డిపాజిట్దారులకు పారదర్శకంగా కోర్టు ఆదేశానుసారం పంచాలని నిర్ణయించారు.

మంత్రివర్గం సమావేశం అనంతరం విడిగా కొందరు మంత్రులతో చంద్రబాబు భేటీ అయి సమాచార చౌర్యం, తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై చర్చించినట్టు తెలుస్తోంది. సమాచార చౌర్యం అంశంపై తీవ్రంగా పరిగణించాలని, ఈ కేసులో ఎలా ముందుకెళ్లాలనే విషయంపైనా చర్చించారు. ఈ వ్యవహారంలో జరుగుతున్న పరిణామాలపై ఎప్పటికప్పుడు మాట్లాడాలని సీఎం మంత్రులకు చెప్పినట్టు సమాచారం. అంతేకాకుండా వీటిపై న్యాయపరంగా ఉన్న అవకాశాలనూ పరిశీలించాలని సూచించారు.

# *బాలాకోట్ వైమానిక దాడులపై రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ మాట*

సీతారామన్ ఈ అంశంపై మాట్లాడటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆయన మాటే .. మా మాట ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి చెన్నైకి వచ్చిన ఆమె.. బాలాకోట్ వైమానిక దాడులకు క్లుప్తంగా మాట్లాడారు. వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేయలేదు. బాలాకోట్ వైమానిక దాడుల్లో ఏ ఒక్క సాధారణ పౌరుడు కూడా మరణించలేదని నిర్మలా సీతారామన్ చెప్పారు. అంతవరకే తాను హామీ ఇవ్వగలనని అన్నారు. వైమానిక దాడులపై ఇదివరకు విదేశాంగ శాఖ కార్యదర్శి విజయ్ గోఖలే ఒక విస్పష్ట ప్రకటన చేశారని గుర్తు చేశారు. తన మాట కూడా అదేనని, విజయ్ గోఖలే వెల్లడించిన విషయాలకు మించి ఒక్క మాట కూడా తాను అదనంగా మాట్లాడలేనని అన్నారు. బాలాకోట్ పై వైమానిక దాడులు సైనిక చర్య కాదు.. అని తేల్చి చెప్పారు.

చాలాకాలంగా ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ పెంచి పోషిస్తోందని, ఈ విషయం యూపీఏకు కూడా తెలుసని అన్నారు. పాకిస్తాన్ లో ఉగ్రవాద శిక్షణ శిబిరాలు ఉన్నాయనడానికి అవసరమైన సాక్ష్యాలను ఆ దేశానికి అందించామని చెప్పారు. ఇంతా చేసినప్పటికీ.. పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి ఎలాంటి కఠిన చర్యలను కూడా తీసుకోలేదని అన్నారు. 26/11 నాటి ముంబై దాడుల వెనుక పాకిస్తాన్ హస్తం ఉందనే విషయానికి సంబంధించిన సరైన సాక్ష్యాలను పాకిస్తాన్ ప్రభుత్వానికి అందజేసినప్పటికీ.. పెద్దగా ఉపయోగం లేకుండా పోయిందని చెప్పారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఉగ్రవాదులపై న్యాయస్థానాల ద్వారా చర్యలు తీసుకోలేదని అన్నారు.

# *ఉరి నుంచి తప్పించి భారీ పరిహారం..*

దర్యాప్తు సందర్భంగా ఏమాత్రం ప్రమాణాలు, సరైన ప్రాసిక్యూషన్ విధానాలు పాటించలేదంటూ బెంచ్ మహారాష్ట్ర సర్కార్ను తీవ్ర స్థాయిలో మందలించింది. తప్పు చేసిన పోలీసులపై చర్యలు తీసుకునేందుకు వీలుగా దర్యాప్తు జరిపించాలని ఆ రాష్ట్ర చీఫ్ సెక్రటరీని జస్టిస్ ఏకే సిక్రీ ఆదేశించారు.

# అట్టహాసంగా నామినేషన్ల పర్వం

నామినేషన్ల ఘట్టం ముగిసిందని, 6వ తేది బుధవారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్కృటిని ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి కె.బాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీ శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. శ్రీకాకుళం - విజయనగరం - విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గ ఎన్నికలు మార్చి 22వ తేదిన ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఎన్నికల ఓట్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. మార్చి 26వ తేది ఓట్ల లెక్కింపు విజేతల ప్రకటన ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

### *అట్టహాసంగా నాగజగదీష్ నామినేషన్*

అనకాపల్లిః జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్సి విశాఖ జిల్లా స్దానిక సంస్దల శాసన మండలి అబ్యర్ధిగా మంగళవారం అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేసారు. విశాఖ తరలివెళ్లి కలెక్టర్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శాసన సభ్యులు అభిమానులు, కార్యకర్తలు, కోలాహలం మధ్య, జిల్లా కలెక్టర్ భాస్కర్కు నామినేషన్ పత్రాలను అందజేసారు. అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు, తదితరులు ఈ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అనకాపల్లి గవరపాలెంలోని తన నివాసం నుండి పెద్ద ఎత్తున అభిమానులు కార్యకర్తలతో ర్యాలీగా పరమేశ్వరీ పార్క్ వద్దకు చేరుకుని తెలుగుదేశం పార్టీ వ్యవస్దాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అనకాపల్లి నూకాంబిక అమ్మవారి ఆలయానికి చేరుకుని, దర్సించుకున్నారు. ఈ సందర్బంగా వేదపండితుల ఆశీర్వచనాలు పొందారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అక్కడి నుండి నేరుగా విశాఖ పట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుని, అక్కడి నుండి ప్రదర్సనగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. ఈసందర్బంగా తెలుగుదేశంపార్టీ కార్యకర్తల నినాదాలతో కలెక్టర్ కార్యాలయం మారుమ్రోగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, డాక్టర్ కెకెవిఎ నారాయణరావు, డాక్టర్ పీలా శ్రీకాంత్, కొణతాల సావిత్రి, తాకాశి బాబు, నిమ్మదల సత్యనారాయణ, పోల్నాటి అప్పారావు, తలారి చంద్రవతి, కొణతాల శ్రీనివాసరావు, మామిడి నూకరాజు, మామిడి చిన్నారావు,కేదారి లక్ష్మి, శెట్టి వెంకటరమణ, తదిరులు పాల్గొన్నారు.

# ప్రజల డేటాను ఎందుకిచ్చారు?

సైతం ఆయన వద్ద ఉందని ఆరోపించారు. ప్రజలకు సంబంధించిన సున్నితమైన విషయాలు ప్రైవేటు సంస్థలకు ఎలా చేరాయని ప్రశ్నించారు. ప్రజల డేటాను ప్రైవేటు కంపెనీలకు ఎందుకు ఇచ్చారని నిలదీశారు.

### *చంద్రబాబుపై సమర శంఖారావం*

ఎన్నికల కమిషన్ దగ్గర ఉండాల్సిన డేటా చంద్రబాబు కంపెనీల దగ్గర ఉందని ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. ప్రజల వ్యక్తిగత డేటాను చంద్రబాబు ప్రైవేట్ కంపెనీలకు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. నెల్లూరులో నిర్వహించిన సమర శంఖారావంలో జగన్ మాట్లాడుతూ.. ఐటీ గ్రిడ్, బ్లూఫ్రాగ్ సంస్థలు ప్రైవేట్ కంపెనీలని, అవే సేవామిత్ర యాప్లు ఆ కంపెనీలే తయారు చేశాయని జగన్ ఆరోపించారు. ఈ కంపెనీలు ఎవరివని, ఎవరు పెట్టించారని జగన్ నిలదీశారు. రాక్షసుడు మన రాష్ట్రాన్ని పాలిస్తున్నాడని ప్రతిపక్ష నేత విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీ చేస్తున్నాడని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన సమయం ఆసన్నమైందని జగన్ పిలుపునిచ్చారు. తెలంగాణ పోలీసులు న్యాయంగా సోదాలు చేస్తుంటే, తెలంగాణ పోలీసులకు చంద్రబాబు అడ్డుతగలుతున్నారని జగన్ ఆరోపించారు. పోలీసులకు కనీస గౌరవం ఇవ్వని వ్యక్తి సీఎంగా ఎలా కొనసాగుతారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ కంపెనీల యాజమాన్యాలు చంద్రబాబుకు రోజూ వాట్సాప్ ద్వారా సమాచారాన్ని అందజేస్తున్నాయని అన్నారు.

# ఎన్ని కుట్రలుచేసినా గెలుపు ఆపలేరు

ఆసక్తి లేదని, తొలి నుంచీ దిల్లీ రాజకీయాలకు తాను దూరంగానే ఉంటున్నట్టు స్పష్టంచేశారు. రాష్ట్రంలో జాబితా నుంచి ఓట్లు తొలగించడం అనైతిక చర్య అని, నరసరావుపేట నియోజకవర్గంలో 1500 ఓట్లు అనైతికంగా తొలగించారని అన్నారు. ఓట్లు తీస్తున్నారని వైకాపా వాళ్లు తిరిగి గగ్గోలు పెట్టడం పీకే మార్కు రాజకీయాలకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. 1983 నుంచి తాను రాజకీయాల్లో ఉన్నా.. ఇలాంటివి ఎప్పుడూ చూడలేదని అన్నారు. ప్రతిపక్ష నేతలు కులాల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వైకాపా అరాచకాల పట్ల అప్రమత్తంగా ఉండాలి తుని ఘటన, అధికారులపై దాడులు చూస్తే సమాజం ఎటుపోతోందో అర్థం కావడంలేదని కోడెల ఆందోళన వ్యక్తంచేశారు. సభాపతిగా తనపై అనేక అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలకు వైకాపా నేతలు ఆధారాలు చూపించాలని సవాల్ విసిరారు. వైకాపా అరాచకాలతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాజకీయ జీవితం ఇచ్చిన పార్టీ కోసం చివరి వరకు తాను పోరాటం సాగిస్తానని స్పష్టంచేశారు. పార్టీ ఆదేశిస్తే ఎక్కడికైనావెళ్లి పోటీ చేస్తామన్నారు.

### ఆ రెండు పార్టీలు వైకాపాకు తొత్తులు

వైకాపాకు తెరాస, భాజపాలు తొత్తులుగా మారారని దుయ్యబట్టారు. గతంలో జగన్ను విమర్శించిన తెరాస, భాజపా ఇవాళ పల్లకి మోస్తున్నాయని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా తెదేపా గెలుపును మాత్రం ఆపలేరన్నారు. సంక్షేమం, అభివృద్ధే పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు.

ఈ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలూ సంతృప్తిగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. వైకాపా అరాచక, అనైతిక పనులు వారికే నష్టాన్ని తెస్తాయన్నారు. డేటా వివాదం అంశం తెలంగాణ రాష్ట్రం, వైకాపాకు సంబంధించినది కాదని, అలాంటిది వైకాపా తెలంగాణకు ఫిర్యాదు చేయడమేంటని నిలదీశారు? తెలుగువారు భౌతికంగా విడిపోయినా కలిసే ఉన్నామని స్పష్టంచేశారు. సత్తెనపల్లి, నరసరావుపేట, నియోజకవర్గాలను సమానంగా అభివృద్ధి చేసినట్టు చెప్పారు. పార్టీ నుంచి ఎవరు పోటీ చేసినా తాము గెలిపిస్తామన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

## రాఫెల్ ఉండి ఉంటే..

రాఫెల్ విమానాలు లేకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని దేశం తెలుసుకున్నది. రాఫెల్ ఉంటే ఎట్లా ఉండేదని దేశమంతా అంటున్నది. స్వార్థ శక్తులు గతంలో, ఇప్పుడూ రాఫెల్‌పై రాజకీయం చేయడం వల్ల దేశం నష్టపోయింది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించడం ఒక్క రాఫెల్ విషయంలోనే కాదు, రక్షణ వ్యవస్థ కొనుగోళ్లలో సాగుతున్న గందరగోళాన్ని సూచిస్తున్నది. మోదీ చెబుతున్న సర్జికల్ స్ట్రైక్స్, రాఫెల్ ఉదంతంలో రెండు కోణాలున్నాయి. మోదీ ప్రభుత్వం భీకర సమర నినాదం చేసి సర్జికల్‌స్ట్రైక్స్ సాగించిన తర్వాతి ఘటనలను దేశమంతా గమనించింది. పాకిస్థాన్‌కు బుద్ధి చెబుతామంటూ హడావుడి చేసిన మోదీ ప్రభుత్వం చివరికి ఈ వ్యవహారాన్ని ఎట్లా నడిపించిందనే విషయమై భిన్నాభిప్రాయాలున్నాయి. ఇందులో వ్యూహం, కార్యాచరణ, సందర్భం వంటి అనేక అంశాల్లో తప్పిదం ఎక్కడ జరిగిందనేది సమీక్షించుకోవచ్చు. కానీ రాఫెల్ విమానాలు లేకపోవడమనే లోపం చాటున దేశ రాజకీయ నాయకత్వం తమ వ్యూహ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోజాలదు. రక్షణ కొనుగోళ్ల సందర్భంగా అవినీతి ఆరోపణలు రావడం, ఆ కొనుగోళ్లు ఆగిపోవడం మూలంగా దేశం నష్టపోతున్నదనే అర్థంలో మాత్రం మోదీ వ్యాఖ్య చర్చిందగినది. ఇది ఒక్క రాఫెల్ విషయంలోనే కాదు, బోఫోర్స్ మొదలుకొని అనేక రక్షణ ఒప్పందాలకు వర్తిస్తుంది. ఒక్క తుపాకీ, జలాంతర్గామి, యుద్ధ విమానం, యుద్ధట్యాంక్ తుపాకీ గొట్టం ఇట్లా ఏది కొనాలన్నా ఆరోపణలు రావడం, కొనుగోళ్లు ఆగిపోవడం సాధారణ మైపోయింది. చివరికి దేశ సరిహద్దుల్లో సైనికులకు అత్యాధునిక ఆయుధ వ్యవస్థ అందని దుస్థితి ఏర్పడ్డది. ఇందుకు ఒకప్పటి ప్రతిపక్ష కూటమిలోని ప్రధాన పక్షమైన బీజేపీ కూడా బాధ్యత వహించక తప్పదు. భారత సైన్యానికి అత్యాధునిక తుపాకుల అవసరం ఏర్పడ్డది. దీంతో సైన్యం ప్రపంచంలోని నాలుగు ప్రఖ్యాత కంపెనీల తుపాకులను అన్నివిధాలుగా ప్రయోగాత్మకంగా పరీక్షించి బోఫోర్స్‌ను ఎంపిక చేసింది. దీనికి సంబంధించిన సాంకేతిక పరీక్షలను నిష్ణాతులే చేస్తారు. ఈ ఎంపిక చేసిన వారెవరూ ప్రలోభాలకు గురైన ఆరోపణలు లేవు. బోఫోర్స్ తుపాకీ ఎంపిక హడావుడిగా తీసుకున్న రాజకీయ నిర్ణయం కాదు. బోఫోర్స్ తుపాకీ సామర్థ్యంపై కూడా అనుమానాల్లేవు. ఒప్పందం ప్రకారం ఈ స్వీడి ష్ కంపెనీ 410 తుపాకులు సరఫరా చేయడ మే కాకుండా, దీని సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా బదిలీ చేస్తుంది. దీంతో మన సైన్యానికి కావలసిన 1,840 తుపాకులను మన దేశంలోనే తయారు చేసుకోవాలనుకున్నారు. ఆ తర్వాత ఇదే సాంకేతిక పరిజ్ఞానాన్ని మెరుగుపరుచుకుంటూ దేశంలోనే అత్యాధునిక తుపాకుల తయారీ సామర్థ్యం సంతరించుకోవాలనేది వ్యూహం. కానీ మధ్యవర్తులున్నట్టు ఆరోపణలు రావడంతో వీటి కొనుగోలునే ఆపేశారు. మన సైనికులకు కార్గిల్ యుద్ధం పొడుగునా ఉపయోగపడ్డది బోఫోర్స్ తుపాకీయే. అయినా విడిభాగాల అమ్మకం పేర అంతర్జాతీయ మార్కెట్లో మధ్యవర్తులు అడ్డగోలు లాభాలు సంపాదించారు. ఈ విడిభాగాల కొరత ఏర్పడటంతో కొన్నింటిని విప్పదీసి మిగతావాటికి వాడుకోవలసి వచ్చిం ది. నావికాదళానికి కూడా ఎంతో ఇబ్బంది ఏర్పడ్డది. బోఫోర్స్ ఒక్కటే కాదు, హెచ్‌డిడబ్ల్యూ జలాంతర్గాముల సంగతి అంతే. ప్రపంచంలోనే అగ్రశ్రేణి కంపెనీ నుంచి జలాంతర్గాములను కొనుగోలు చేయడమే కాకుండా దీర్ఘకాలికంగా మన దేశంలోనే తయారీకి సాంకేతిక పరిజ్ఞానం పొందాలనే రక్షణ నిపుణుల ఆలోచన. కానీ అవినీతి ఆరోపణలు రావడంతో అదీ ముందుకు సాగలేదు. అర్జున్ యుద్ధ టాంకులపై బిగించే తుపాకులను సరఫరా చేయడానికి డెనెల్ కంపెనీతో ఒప్పందానికి అదే గతి పట్టింది. ఫ్రాన్స్, దక్షిణాఫ్రికా తదితర దేశాలకు చెందిన అగ్రశ్రేణి కంపెనీలు ఇప్పుడు మన దేశ నిషేధ జాబితాలో ఉన్నాయి. కానీ మన లాభనష్టాల సంగతేమో కానీ, ఒక అగ్రదేశానికి సంబంధించిన కంపెనీలు మాత్రం సజావుగా అమ్ముకోగలుగుతున్నాయి. భారత్ వంటి వర్ధమాన దేశం విదేశీ ఆయుధ వ్యవస్థలను కొనుగోలు చేస్తూ, క్రమంగా స్వావలంబన సాధించడానికి ఒక దీర్ఘకాలిక వ్యూహం ఉండాలె. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఈ ప్రణాళికకు అంతరాయం కలుగకూడదు. కానీ రక్షణ కొనుగోళ్లు అనగానే ఎన్నో బడా కంపెనీ లు పోటీ పడుతయి. విదేశాల్లోని పెద్ద కంపెనీలు, రాజకీయ పార్టీలు, వార్తాసంస్థలు, గూఢచార సంస్థలు చెట్టాపట్టాలేసుకొని గంతులేస్తుంటాయి. మన దేశంలో చొరబడలేని ఒక విదేశీ సంస్థలు వివిధ మార్గాల ద్వారా అక్కసు తీర్చుకోవచ్చు. ఒక కంపెనీ ఆయుధాలు ఎంపిక చేయడానే, అవినీతి జరిగిందంటూ ఆరోపణలు రావడం ఉన్నది.

## హెచ్ పి సి ఎల్ లో జాతీయ భద్రత వారోత్సవాలు



ములగాడ: హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ లో 21 కోట్ల రూపాయలతో చేపట్టిన విశాఖ రిఫైనరీ విస్తరణ పనుల్లో భాగంగా నేడు 48వ జాతీయ భద్రతా వారోత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ బాల కిషోర్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా భద్రతకు సంబంధించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నాటికలను ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ శివశంకర్ రెడ్డి ఫ్యాక్టరీ జాయింట్ చీఫ్ ఇన్స్పెక్టర్ కే ఎస్ వి ప్రసాద్ విశాఖ రిఫైనరీ మోడరేషన్ ప్రాజెక్ట్ ఈ డి ఎస్ రాజా వీ రత్నం రాజ్ జి ఏ స్వామి పాల్గొన్నారు ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ బాల కిషోర్ మాట్లాడుతూ ప్రతి కార్మికుడు ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని అటువంటి అప్పుడు ఎటువంటి ప్రమాదాలు సంభవించవని అని అన్నారు కర్మాగారంలో పని చేసేటప్పుడు భద్రతా నియమాలు పాటించాలని ఈ విస్తరణలో భారీ యంత్రాలను అమర్చాలంటే భద్రతను తప్పనిసరిగా పాటించాలని ఈ వార్షికోత్సవాలు మార్చి 4 తేదీ నుండి 11వ తేదీ వరకు వారోత్సవాలు జరుపుకుంటామని రోజుకొక భద్రత విషయంపై కాంట్రాక్టర్లకు మరియు కార్మికులకు అవగాహన కల్పిస్తామని దీనికి అందరు సహకరించాలని ఆయన అన్నారు అనంతరం భద్రతలో చక్కని నైపుణ్యం చూపిస్తూ ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉన్న కాంటాక్ట్ అధికారులు రిఫైనరీ అధికారులు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ పి సి ల్ అధికారులు పి ఆర్ ఓ శర్మ మేనేజర్ కాళీ ప్రాజెక్ట్ సీనియర్ మేనేజర్ గౌరీశంకర్ ఎల్ అండ్ టి బిహెచ్ఇఎల్ మరియు కాంట్రాక్ట్ అధికారులు పాల్గొన్నారు

## ఓటు బ్యాంకింగ్ లో ఓట్ల తొలగింపు

### వైఎస్ఆర్ పార్టీ నాయకులు అని అంటున్న తెదేపా నాయకులు



ములగాడ: పశ్చిమలో అభివృద్ధిని ఓర్వ లేక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎమ్మెల్యే గణబాబు చేస్తున్న అభివృద్ధి పనులను ఓర్వలేకే ఉన్న తెలుగుదేశం ఓట్లను స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులు తొలగింపు చేశారని నాయకులు మండిపడ్డారు ఈ విషయమై శ్రీహరిపురం 48 వార్డు జోహార్ నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో తెదేపా వార్డు అధ్యక్షులు 45 నుండి 49 వ వార్డు వరకు వార్డు అధ్యక్షులు మాట్లాడుతూ వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమిని చవిచూసే భయంతో ఓట్ల తొలగింపు కు శ్రీకారం చుట్టారని ఇది గ్రహించిన తెదేపా నాయకులు అందరము వ్యతిరేకిస్తున్నామని వైఎస్సార్ నాయకులు రాష్ట్రం మొత్తం మీద ఎలాంటి దురాగతాలు చేసిన తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని తెలిపారు అదేవిధంగా డేటా పేరుతో కేసీఆర్ కేటీఆర్ జగన్ చేస్తున్న ఆరోపణలు నిజం లేదని ఆంధ్ర ప్రజలు ఎవరు ఈ విషయాన్ని నమ్మరని అన్నారు చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న తరుణంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ఇలాంటి ఓట్ల తొలగింపు కార్యక్రమం చేస్తుంటే చూస్తూ ఊరుకునేది లేదని వైయస్సార్ నాయకులపై అన్ని ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నామని ఈ ఓట్లు తొలగింపు ఈ విషయమై రేపటి నుంచి ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని వార్డుల్లో ర్యాలీలు నిర్వహిస్తామని జరిగిన విషయాన్ని ప్రజలకు చెబుతామని వార్డులో ప్రకారం ఓట్లు పరిశీలిస్తే 45 వార్డు 296 ఓట్లు 46 వార్డు 284 ఓట్లు 47 వ వార్డు 291 ఓట్లు 48 వార్డు లో 391ఓట్లు 49 వార్డులో 543 ఓట్లు వైయస్సార్ సిపి నాయకులు ఆధ్వర్యంలోనే తొలగించబడ్డాయి అని ఈ ఓట్లన్నీ చాలా వరకు తెలుగుదేశం పార్టీ అభిమానులు వని నాయకులు పేర్కొన్నారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నేతృత్వంలో అఖండ విజయం సాధించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చెందేలా చంద్రబాబు నాయుడు మరింత చొరవ చూపుతారని వైయస్సార్ పార్టీ నాయకులు ఇటువంటి కుట్రలు చేస్తే మరింత కఠినమైన నిర్ణయాలు తీసుకుంటామని వైఎస్ఆర్ పార్టీని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వార్డుల అధ్యక్షులు మజ్జి సోమేశ్ పిల్లా అచ్చరావు కోరాడ శ్రీను వంశీ కిషోర్ యాదవ్ 5 వార్డుల ఇంచార్జ్ పోలిమెరాశెట్టి సీతారాం కార్యదర్శి జయశంకర్ ఆర్ఆర్ రాజు బర్రి సూర్య ప్రకాష్ రేవల్ల సత్యనారాయణ కొత్తపల్లి ప్రభావతి గుడేలా కృష్ణ మహేష్ దుర్గారావు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలపు జోగి బాబు తదితరులు పాల్గొన్నారు.



**శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని పెదవాల్తేరు స్థానిక శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానంలో సోమవారం ప్రదర్శించిన సంగీత, నృత్య కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చినవాల్తేరుకి చెందిన నటరాజ నృత్యకేతన్ నుంచి వచ్చిన 25మంది విద్యార్థులచే భక్తి సంగీతం, జానపద నృత్యాలు, అన్నమయ్య కీర్తనలు, శివతాండవం వంటి కార్యక్రమాలు ఇక్కడ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కొసనా కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకుడు కొసనా, నటరాజ నృత్య నికేతన్ డైరెక్టర్ విజయవేణి, కోశాధికారి ప్రద్యుమ్న యాదవ్, దేవస్థానం సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.**

## కవి సమయం

### ఇబ్బందే

ఉన్నత చదువులు చదివేము-ఫలితం అంతంతే...?
కొందరు వరకే ఫలితం ఇంతంతే...
కమ్మరి శాల్లో సమ్మెట్టేద్దామంటే... పనిలేదు
మోపులు మోస్తామంటే... చేతారపని కరువే...
'కబలం' రెండు పూటలు కలిమేది?
సవ్యంగ పాలన విధానం విధులేవి?
ఓటులు రాజ్యం వ్యాపారం
ఆకాశం తాకిన ధరలే...
చూద్దాం ఎన్నాళ్ళో - బతికి నన్నాళ్ళు...
మారేదంది- ముందుంది
ఆ... జనాలతో నడుస్తుంది
సుభిక్ష పాలన అంటుంది
మత్తుకు (నిసానీరు) అలవాటు - కొందరంటు
అనారోగ్యాలుతో వారంటు- మందులు మింగుట కర్మంటు
శాస్త్రవేత్తలు విజ్ఞాననం - ఎన్నెన్నో విధాలు
ప్రపంచానికే వెలుగులు - వారి మార్గాలు
దేవతలంత ఎప్పుడు భారత పుడిమిన అడుగులు పెడతారు
భారత భూమికి మోక్షం పడుతుందంటాము
అమ్మ, నాన్న మాటలు తగ్గి
మమ్మీ, డాడి మాటలు పెరిగి
మాట, మాట ఫలుకులకు
ఆంగ్ల పదాలే జోరంటు
ఇదేమి తంటా...
మన తెలుగుభాష పోతుంది మన యింట

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం:9290839512

## పంచాంగం

మాసం : పుష్య ; తిథి : అమావాస్య రా.8.32; శతభిషం సా.5.29; రా.వ.12.31ల 2.17, | బుధవారం 06-03 -2019

a **మేషం:** వైద్యులకు శస్త్రచికిత్సలలో ఏకాగ్రత మెళకువ చాలా అవసరం. ఉద్యోగస్తులు పైఅధికారుల నుంచి మంచి గుర్తింపు లభిస్తుంది. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. b **వృషభం :** మీ చుట్టు ప్రక్కల వారితో మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. స్త్రీలకు దైవ, పుణ్యకార్యాల పట్ల ఆసక్తి పెరుగు తుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. c **మిథునం :** ప్రముఖుల ఇంటర్వ్యూ కోసం పడిగాపులు తప్పవు. సోదరి, సోదరులతో ఉల్లాసంగా గడుపు తారు. దైవ దర్శనాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. ఆత్మస్థైర్యంతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. d **కర్కాటకం :** బ్యాంకుల్లో మీ పనులకు స్వల్ప ఆటంకాలు ఎదురవుతాయి. ఇతరులకు వాహనం ఇవ్వటం వల్ల సమస్యలు తలెత్తుతాయి. అకాల భోజనం, విశ్రాంతి లోపం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. స్థిరాస్తి విక్రయానికి ఆటంకాలు తొలగి పోగలవు. చెప్పుడు మాటలకు ప్రాధాన్యమివ్వటం మంచిది కాదని గ్రహించండి. e **సింహం :** సంఘంలో మీ మాటకు మంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయవలసి వస్తుంది. సినిమా, సంగీత, నృత్య కళాకారులకు సన్మానాలు వంటివి జరుగుతాయి. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. స్త్రీలకు టి.వి కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలు అందుతాయి. f **కన్య :** మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. పాత వస్తువులను కొని సమస్యలు తెచ్చుకోకండి. స్త్రీలకు అయిన వారి ఆరోగ్యం కలవరపరుస్తుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో బిజిగా ఉంటారు. బ్యాంకు వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. g **తుల :** ఉత్తర ప్రత్యు త్తరాలు సంతృప్తినిస్తాయి. వ్యాపారాల అభివృద్ధికి బాగా శ్రమిస్తారు. స్త్రీలకు సంపా దన పట్ల ఆసక్తితో పాటు అవకాశాలు కలిసిరాగలవు. రుణం తీర్చి తాకట్టు వస్తువులను విడిపిస్తారు. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెంచు కుంటారు. h **వృశ్చికం :** నిరుద్యోగులు నిరుత్సాహం వీడి ఆత్మ విశ్వా సంతో యత్నాలు కొనసాగించటం మంచిది. పెద్దలను, ప్రముఖులను కలుసుకొని వారికి బహుమతులు అందజేస్తారు. i **ధనుస్సు :** ంవ్యాపారాల్లో పోటీని తట్టు కుంటారు. మీ కార్యక్రమాలలో స్వల్ప మార్పులుంటాయి. కాంట్రాక్టర్లకు ఏకాగ్రత లోపం వల్ల చికాకులు తప్పవు. j **మకరం :** స్త్రీలకు బంధు, మిత్రులతో మంచి గుర్తింపు రాణింపు లస్తుంది. కొబ్బరి పండ్లు, పూలు, చిరువ్యాపారులకు లాభ దాయకంగా ఉంటుంది. మీ అలవాట్లు బలహీనతలు అదుపులో ఉంచుకోవడం మంచిది. రాజకీయాల లోని వారికి సమస్యలు తలెత్తుతాయి . k **కుంభం :** వృత్తి ఉద్యోగాల్లో తలెత్తిన ఆటంకాలు తొలగిపోగలవు. దైవ సేవ, పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయిలకు సదవకాశాలు లభిస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకున్నంత సాఫీగా సాగవు. L **మీనం :** కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు చికాకులు తప్పవు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. విదేశీ యానం కోసం చేసే యత్నాల్లో స్వల్ప చికాకులు ఎదుర్కొంటారు.

# పక్కా ప్రణాళికతోనే హత్య

### నగర సీపీ మహేష్ చంద్ర లడ్డా



విశాఖ సిటీ: అక్కయ్యపాలెంలో ఇటీవల హత్యకు గురైన కాంగ్రెస్ నాయకురాలు విజయారెడ్డి హత్య పక్కా ప్రణాళికతో జరిగిందని నగర పోలీస్ కమిషనర్ మహేష్ చంద్ర లడ్డా వెల్లడించారు. మంగళవారం పోలీస్ కమిషనరేట్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన ఈ హత్యకు సంబంధించి వివరాలు తెలియచేశారు. ఇల్లు కొనుగోలు చేయడానికి వచ్చిన వారిపైనేని వచ్చినవారే ఈ హత్యకు పాల్పడ్డారన్నారు. గత నెల 23వ తేదీన 3 గంటలు పాటు మంతనాలు జరిపారన్నారు. రెండోసారి అడ్వాన్స్ ఇస్తామని చెప్పి 25వ తేదీన హేమంత్ ఇంటికిరెండో సారి వచ్చినపుడు భర్త ఇంట్లో లేకపోవడంతో హత్య చేయాలన్న వ్యూహం ఫలించిందన్నారు. ఆమెను బలాత్కరించిన అనంతరం హత్య జరిపినట్టు తెలిపారు. హత్య చేసి అదే ఇంట్లో స్నానం చేసి భర్త విష్ణు దుస్తులు ధరించి హేమంత్ వెళ్లినట్టు తెలిపారు. అనంతరం ఆమె ఒంటిపై నగలు దోచుకెళ్లి జూలరీ షాప్‌లో విక్రయించినట్టు తెలిపారు. అక్కడి నుంచి నిందితుడు కార్లు అపహరించుకుపోయాడన్నారు. ఆమె ఫోన్‌ను కూడా ఎత్తుకెళ్లాడని, అదే నిందితుడ్ని పట్టిచ్చినట్టు తెలిపారు.

## ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద బేకరీపై విజిలెన్స్ దాడులు ..

**- ఎటువంటి అనుమతులు లేకుండా ఆహర పదార్థాలు తయారు చేస్తున్నట్లు గుర్తించిన అధికారులు ...**
**- ఆహర పధార్దాల్లో నాణ్యత లోపం ... - నిర్వాహకులపై కేసు నమోదు చేసిన అధికారులు ...**



కంచరపాలెం : జీవీఎంసీ 41వ వార్డు పరిది ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద ఆహర పదార్థాల తయారీ కేంద్రంపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారులు మంగళవారం మద్యాహ్నం దాడులు నిర్వహించారు .

ఈమేరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిఎస్పీ శ్రావణి వివరాలు వెల్లడించారు . ఇండస్టియల్ ఎస్టేట్ వద్ద శిత బ్యాకరీ పేరిట ఎటువంటి అనుమతులు లేకుండా ఆహర పదార్థాలు తయారు చేస్తు జిలాల్లో షాప్‌లకు సరపరా చేస్తున్నారన్న పిర్యాదు మేరకు బ్యాకరిలో తనిఖీలు చేపట్టామన్నారు . అదేవిదంగా బ్యాకరిలో తయారు చేస్తున్న ఆహర పదార్థాలలో నాణ్యత పాటించడం లేదని, కాలం చెల్లిన నిత్యవసర వస్తువులను వినియోగిస్తునట్లు గుర్తించామన్నారు . అలాగే ఆహర పదార్థాలలో క్రిమి కీటకాలు గుర్తించామని, దింతో పాటుగా అనుమతికి మించి కార్మికులు బ్యాకరిలో విదులు నిర్వహిస్తున్నట్లు నిర్ధారించామని బ్యాకరి పరిసర ప్రాంతల్లో వ్యర్థాలు పారవేస్తున్నారని తెలిపారు .

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com

# తమ జలాల్లోకి భారత సబ్ మెరైన్?

పాకిస్థాన్ పసలేని ఆరోపణ



న్యూఢిల్లీ : కయ్యానికి కాలుదువ్వే పాకిస్థాన్ మరోసారి పసలేని ఆరోపణలు చేసింది. తమ జలాల్లోకి భారత సబ్ మెరైన్ దూసుకొచ్చిందని అర్థంలేదని వాదన వినిపించింది. అంతేకాదు ఓ వీడియోను కూడా చూపించి మభ్యపెట్టే ప్రయత్నం చేసింది. ఆ వీడియో పాతదని .. దానిని కొత్తగా చూపించే ప్రయత్నం చేసిందని పాకిస్థాన్ ఆరోపణలను భారత్ తిప్పికొట్టింది. తమ జలాల్లోకి భారత నౌకదళానికి చెందిన సబ్ మెరైన్ ప్రవేశించదని పాకిస్థాన్ ఆరోపించింది. సబ్ మెరైన్ ను చూసి, నిలిపివేసే ప్రయత్నం చేశామని ఆ దేశ నౌకాదళ అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు. కానీ తమ నౌకాళ సిబ్బంది రాకుండా అడ్డుకున్నారని వల్లెవేశారు. తాము ఉపఖండంలో శాంతిని కోరుకుంటున్నామని, అందుకే భారత సబ్ మెరైన్ పై దాడి చేయలేదని బిల్డప్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఓ వీడియోను కూడా విడుదల చేసింది. కానీ ఆ వీడియోలో సబ్ మెరైన్ నీటిలో తేలియాడుతూ కనిపించింది. నీటిపై కనిపిస్తోన్న అది సబ్ మెరైనేనా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. డేటా వార్ పై న్యాయ చర్యలు .. ఏపీ క్యాబినెట్ భేటీలో నిర్ణయం నిరాధార ఆరోపణలు పాకిస్థాన్ కల్పిత, కట్టుకథలను భారత్ తోసిపుచ్చింది. 2016లో వీడియోను ఎడిట్ చేసి, ఇప్పుడు వచ్చినట్టు కబుర్లు చెబుతోందని మండిపడింది. పాకిస్థాన్ విడుదల చేసిన వీడియోకు ఏ ప్రామాణికత ఉందని ప్రశ్నించింది. మూడేళ్ల కిందటి వీడియోను తేదీ, సమయం మార్చి తన వక్రబుద్ధిని చూపించుకుందని విమర్శలు గుప్పించింది.

# దాయాదుల ద్వైపాక్షిక వాణిజ్యానికి బ్రేక్

న్యూఢిల్లీ: పుల్వామా ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాకిస్థాన్ ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ముష్కర మూకలను పెంచి పోషిస్తున్న పాక్‌తో ఇక వ్యాపార ప్రోత్సాహమే అక్కర్లేదనుకున్న భారత్.. ఆ దేశానికిచ్చిన మోస్ట్ ఫేవర్డ్ నేషన్ (ఎంఎఫ్ఎన్) హోదాను వెనుకకు తీసుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

దీంతో దాయాదుల ద్వైపాక్షిక వాణిజ్యానికి బ్రేకులు పడ్డట్లైంది. జమ్ము-కశ్మీర్‌లోని పుల్వామాలో చోటుచేసుకున్న ఆత్మాహుతి బాంబు దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులవగా, ఈ చర్యకు ప్రతీకారంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ వైమానిక దాడులనూ చేసిన సంగతి విదితమే. దీంతో ఒక్కసారిగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొనగా, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలపై నీలిమబ్బులు కమ్ముకున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2018-19) తొలి ఏడు నెలల్లో (ఏప్రిల్-అక్టోబర్) భారత్-పాక్ ద్వైపాక్షిక వాణిజ్యం గత ఆర్థిక సంవత్సరం (2017-18)తో పోల్చితే దాదాపు 5 శాతం పెరిగింది. 1.069 బిలియన్ డాలర్ల నుంచి 1.122 బిలియన్ డాలర్లకు చేరింది.

2017-18 ఆర్థిక సంవత్సరంలో పాకిస్థాన్‌కు భారత ఎగుమతులు 1.84 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. 2016-17లో ఇవి 1.64 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇలా ఇప్పుడిప్పుడే పెరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్యానికి పుల్వామా దాడి ఒక్కసారిగా బ్రేక్ వేసింది. ఎంఎఫ్ఎన్ అంటే మోస్ట్ ఫేవర్డ్ నేషన్. ఇతర దేశాలతో చక్కని స్నేహపూర్వక సంబంధాలను భారత్ కోరుకుంటున్నదన్నదానికి ఇది సూచిక. ఈ హోదాను పాకిస్థాన్‌కు 1996లో భారత్ ఇచ్చింది. దీంతో ఆ దేశం నుంచి వచ్చే దిగుమతులపై సుంకాలు నామమాత్రమయ్యాయి.

అయితే గత నెల 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడితో 15న ఈ హోదాను వెనుకకు తీసుకుంటున్నట్లు భారత్ స్పష్టం చేసింది.

అయితే ఈ సమాచారం అధికారికంగా మాకు అందలేదని పాకిస్థాన్ చెబుతున్నది. భారత్-పాక్ ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు చెడిపోవడం వల్ల పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం. పాక్‌కు భారత ఎగుమతుల వాటా.. మొత్తం దేశ ఎగుమతుల్లో అర శాతం కూడా లేదు.

కానీ భారత్‌కు పాక్ చేస్తున్న ఎగుమతులు ఆ దేశ ఎగుమతుల్లో చెప్పుకోదగ్గ స్థాయిలోనే ఉన్నాయి. ఈ క్రమంలో ఎంఎఫ్ఎన్ హోదా దూరం కావడంతో ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే దిగుమతులపై ఏకంగా 200 శాతం సుంకాలు పడనున్నాయి.

పుల్వామా ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌ను అంతర్జాతీయ స్థాయిలో ఏకాకిని చేయాలని భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నది.

ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్)ల నుంచి పాక్‌కు ఎలాంటి ఆర్థిక సాయం అందకుండా చేసి, తద్వారా ఆ దేశంలో ఉగ్రవాదాన్ని దెబ్బకొట్టాలన్నదే భారత్ ప్రయత్నాల వెనుక ఉన్న అసలు ఉద్దేశం. ఈ ప్రయత్నాలు కనుక ఫలిస్తే పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు కోలుకోలేని దెబ్బేనని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన పాకిస్థాన్‌ను అన్ని దేశాలు వేలేస్తే.. ఇక దాని పనైపోయినట్లేనని విశ్లేషిస్తున్నారు. అభినందన్ వర్ధమాన్ విడుదలలో కూడా అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లు పనిచేశాయంటున్న విశ్లేషకులు.. ఆర్థికపరమైన ఆంక్షల్నీ తీసుకొస్తే కశ్మీర్‌కు ఓ పరిష్కారం లభించవచ్చని, ఉగ్రవాదంపై పోరులోనూ విజయం సాధించినట్లవుతుందనీ అంటుండటం గమనార్హం. మరోవైపు భారత ఎగుమతులకూ కొన్ని ఇబ్బందులు తప్పవని నిపుణులు చెబుతున్నారు.

# బీఎన్‌ఆర్ ఇన్‌ఫ్రాపై ఎఫ్‌ఐఆర్

**-నకిలీ ధ్రువపత్రాలతో ఎస్‌బీఐ నుంచి రుణం తీసుకున్న కేసులో సీబీఐ నమోదు**




హైదరాబాద్: నకిలీ ధ్రువపత్రాలను తాకట్టు పెట్టి ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా (ఎస్‌బీఐ) నుంచి రుణం తీసుకున్న కేసులో హైదరాబాద్‌కు చెందిన బీఎన్‌ఆర్ ఇన్‌ఫ్రా అండ్ లీజింగ్ లిమిటెడ్ ప్రమోటర్‌లపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. బీఎన్‌ఆర్ ఇన్‌ఫ్రా ప్రమోటైర్లైన బి నరసింహా రెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, ఎస్ బిందుసాగర్ రెడ్డి, కిషోర్ చంద్, ఎన్ దత్తాత్రేయుడులపై ఎస్‌బీఐ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఫోర్జరీ డాక్యుమెంట్లను తనఖా పెట్టి కుట్రపూరితంగా బ్యాంక్ నుంచి వీరంతా రూ.8.20 కోట్ల రుణం తీసుకున్నట్లు ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ తెలిపారు. కాగా, 2014లో పొందిన ఈ రుణాన్ని చెల్లించడంలో సంస్థ విఫలమైంది. దీంతో 2015లో మొండి బకాయి (నిరర్థక ఆస్తి లేదా ఎన్‌పీఏ)గా ప్రకటించడం జరిగింది. కిస్మత్‌పూర్‌లోని భూమి, నేరేడ్‌మెట్‌లోని ప్లాట్ డాక్యుమెంట్ల ఆధారంగా ఈ రుణం జారీ అయ్యింది. నరసింహా రెడ్డి పేరుతో ఈ స్థిరాస్తులు ఉన్నట్లు చూపించారని అధికారులు చెబుతున్నారు. బ్యాంక్ విచారణలో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చి చూపించారని తేలినట్లు చెప్పారు. ఇక బ్యాంక్‌కు సమర్పించిన నకిలీ ధ్రువపత్రాలను చేవెళ్ల రెవిన్యూ డివిజనల్ అధికారి జారీ చేసినట్లు గుర్తించామన్నారు.

# ఆటలో మునిగాడు... మంచినీరనుకొని యాసిడ్ తాగాడు...

భోపాల్ : సరదాగా కాసేపు మానసిక ప్రశాంతత, ఆరోగ్యం కోసం చేసే ఆడేది ఆట. కాలం మారుతోన్న ఆన్ లైన్ గేమ్స్ వచ్చాయి. ఈ ఆటలో మునుగుతున్న యువత .. తమ గురించి తాము మరచిపోతున్నారు. ఆటలో లీనమై .. తాము ఏం చేస్తున్నామో తెలియని విచక్షణ కోల్పోతున్నారు. మధ్యప్రదేశ్ లో ఓ యువకుడు పబ్జీ గేమ్ ఆడుతున్నాడు. మధ్యలో దాహం వేసింది. పక్కనే ఉన్న బాటిల్ తీసుకొని తాగాడు. కానీ తర్వాత తెలిసింది. అవి నీళ్లు కాదు .. యాసిడ్ అని. మధ్యప్రదేశ్ లోని చింద్వారాలో యువకులు పబ్జీ గేమ్ ఆడుతున్నారు. ఆట కూడా మంచి రసపట్టులో ఉంది. ఇద్దరు, ముగ్గురు యువకుల తమ ఆటలో పూర్తిగా లీనమయ్యారు. ఎక్కువ పాయింట్లు సాధించాలనే తహ తహ ... గెలువాలనే అభిలాష ఉన్న ఓ యువకుడు పూర్తిగా పబ్జీ గేమ్ లో మునిగిపోయాడు. ఇంతలో అతడికి దాహమేసింది. కొంచెం దూరంలో ఉన్న వాటర్ బాటిల్ తీసుకున్నాడు. వాటి పక్కన యాసిడ్ కూడా ఉంది. సాధారణంగా అయితే .. అక్కడున్న వారని ఇవేంటని అడిగి నీరు సేవించాలి. కానీ మనోడికి ఓ వైపు దాహం తీర్చుకోవాలి .. మరోవైపు తన ఆట ఏమవుతుందని టెన్షన్ తో బాటిల్ తీసుకొని తాగేశాడు.

కానీ అందులో యాసిడ్ ఉందని తెలియడంతో .. అక్కడున్న వారు వెంటనే అప్రమత్తమయ్యారు. అతడిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. వెంటనే తీసుకెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. శ్వాసకోశ నాళాలు, నోటికి శస్త్రచికిత్స నిర్వహించారు.




# మాజీ ప్రియుడితో హన్సిక మరోసారి..



ఆపిల్ పిల్లగా యువత హృదయాల్లో గూడు కట్టుకున్న హన్సిక తక్కువ సమయంలోనే సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. టీనేజ్ వయసులో దేశముదురు చిత్రంతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టి అందాలు ఆరబోసింది. ఆ ఆపిల్ బ్యూటీ గ్లామర్ కు యువత ఫిదా అయిపోయారు.ప్రస్తుతం హన్సిక తమిళ చిత్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తోంది. అది కూడా గ్లామర్ తగ్గించేసి లేడీ ఓరియెంటెడ్ చిత్రాలపై ఆసక్తి చూపుతోంది. ప్రస్తుతం హన్సిక హర్రర్ నేపథ్యంలో మహా చిత్రంలో నటిస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త జోరుగా ప్రచారం జరుగుతోంది. హన్సిక మహా చిత్రాన్ని చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నటిస్తోంది. ఎందుకంటే మహా హన్సికకు 50వ చిత్రం. హర్రర్ కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్, ఇతర పోస్టర్స్ చిత్రానికి మంచి బజ్ తీసుకుని వచ్చాయి. అలాగే వివాదాలు కూడా సృష్టించాయి. మొత్తంగా హన్సిక 50వ చిత్రానికి అవసరమైన పబ్లిసిటీ మాత్రం లభిస్తోంది. ఈ చిత్రానికి మరింత క్రేజ్ తీసుకుని వచ్చేలా మరో న్యూస్ వైరల్ అవుతోంది.హన్సిక మాజీ ప్రియుడు శింబు ఈ చిత్రంలో గెస్ట్ రోల్ లో నటించేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. శింబు మహా చిత్రంలో ఓ సన్నివేశంతో పాటు, ఓ సాంగ్ లో కూడా కనిపిస్తాడట. చిత్ర దర్శకుడు జమీల్ కోరిక మేరకు హన్సికతో ఉన్న విభేదాలని పక్కన పెట్టి ఈ చిత్రంలో నటించేందుకు శింబు అంగీకరించాడట. హన్సిక కూడా అభ్యంతరం చెప్పలేదని అంటున్నారు. కొన్నేళ్ల క్రితం శింబు, హన్సిక మధ్య ఘాడమైన ప్రేమ కొనసాగింది. వీరిదరో తమ రిలేషన్ ని అధికారికంగా ప్రకటించారు కూడా. పెళ్లికి సిద్ధం అవుతున్నారు అని అనుకుంటున్న తరుణంలో శింబు, హన్సిక విడిపోయారు. నయనతార తర్వాత శింబు జీవితంలో జరిగిన రెండవ బ్రేకప్ ఇది. శింబు, హన్సిక కలసి వెట్టై మానమ్ చిత్రంలో నటించారు. శింబు తన వ్యక్తిగత జీవితాన్ని, వృత్తిని కలిపి చూడదని మరోమారు రుజువైంది. నయనతార, శింబు కూడా విడిపోయారు. నయన్ నుంచి విడిపోయాక శింబు ఆమెతో కలసి సరసుడు చిత్రంలో నటించాడు. ఇప్పుడు హన్సిక చిత్రంలో కూడా నటించబోతున్నాడు. మహా చిత్ర పోస్టర్ లో సాధువు వేషంలో హన్సిక సిగరెట్ తాగుతూ కనిపించడం వివాదంగా మారింది.

# చిత్రభాను

## తాగేసి రచ్చ చేసిన మలైకా.. సోనమ్ కపూర్‌కు చేదు అనుభవం!





నాలుగు పదుల వయసులోనూ హాట్ నెస్ తో అదరగొడుతోంది మలైకా. సినిమాల్లో గ్లామర్ రోల్స్ తో పాపులర్ అయిన మలైకా అరోరా పలు చిత్రాల్లో ఐటమ్ సాంగ్స్ కూడా పెర్ఫామ్ చేసింది. మలైకా అరోరా చేసిన ప్రత్యేక గీతాలన్నీ బాగా పాపులర్ అయ్యారు. తరచుగా వివాదాలు, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలతో మలైకా అరోరా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మాజీ భర్త నుంచి విడిపోయాక యంగ్ హీరో అర్జున్ కపూర్ తో మలైకా డేటింగ్ చేస్తోంది. పబ్లిక్ గానే వీరిద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుండడం హాట్ టాపిక్ గా మారింది. ఇటీవల మలైకా అరోరా వలన సోనమ్ కపూర్ కు చేదు అనుభవం ఎదురైంది. ఇటీవల మలైకా అరోరా ఓ పార్టీ సందర్భంగా పీకల దాకా మద్యం తాగేసిందట. ఈ పార్టీలో ఆమె ప్రియుడు అర్జున్ కపూర్ కూడా పాల్గొన్నాడు. అర్జున్ కపూర్ కు చెల్లి వరసయ్యే సోనమ్ కపూర్ కూడా పాల్గొంది. మలైకా మద్యం సేవించి ఆ పార్టీలో ఒక రేంజ్ లో రచ్చ చేసిందట. ఈ సందర్భంగా మలైకా అరోరా, సోనమ్ కపూర్ మధ్య చోటు చేసుకున్న సంఘటన అక్కడున్నవారందరిని ఆశ్చర్యపోయేలా చేసినట్లు తెలుస్తోంది. పూర్తిగా మద్యం సేవించిన మలైకా కనీసం మనుషులని గుర్తించే స్థితిలో కూడా లేదట. ఓ సందర్భంలో చిందులేస్తూ కిందపడబోయిందట. పక్కనే ఉన్న సోనమ్ కపూర్ మలైకాకు సాయం చేయడానికి ముందుకు వచ్చింది. దీనితో మలైకా నన్ను ముట్టుకోకు అంటూ సోనమ్ కపూర్ ని దూరంగా నెట్టేసినట్లు బాలీవుడ్ లో వార్తలు వస్తున్నాయి. ఈ తంతు చూసిన అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. మలైకా నిర్వాకంతో సోనమ్ కపూర్ మనస్తాపానికి గురైనట్లు తెలుస్తోంది.

## ఈ మూవీ చేయడం గౌరవంగా భావిస్తున్నా: మహేష్



'సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్' సంస్థతో కలిసి టాలీవుడ్ సూపర్‌స్టార్ మహేష్ బాబుకు చెందిన నిర్మాణ సంస్థ 'జి మహేష్‌బాబు ఎంటర్‌టైన్‌మెంట్'... మేజర్ అనే భారీ చిత్రం రూపొందబోతోంది. 26/11 ముంబై దాడుల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో ప్రాణాలను కాపాడిన ఎన్.ఎస్.జి కమెండో మేజర్ ఉన్నికృష్ణన్ ఇన్‌స్పిరేషన్‌తో ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. క్షణం, గూఢచారి వంటి సూపర్ డూపర్ చిత్రాల్లో హీరోగా మెప్పించిన అడివిశేష్ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రానికి శశికిరణ్ తిక్క దర్శకత్వం వహించబోతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు ఈ మూవీ గురించి స్పందించారు. నేను యాక్టివ్‌గా ప్రొడ్యూసర్ కాదు. సమర్థవంతమైన టీమ్ మా ప్రొడక్షన్ హౌస్‌ను రన్ చేస్తోంది. నాకు సినిమా అంటే ఇష్టం. అన్ని రకాల సినిమాలు చేయాలనేది కోరిక. కొన్ని స్టోరీలు సమాజానికి చెప్పాల్సిన అవసరం ఉంది. అన్ని సినిమాల్లో నేను నటించలేను కదా... అందుకే ఈ సంస్థను స్థాపించడం జరిగింది అని మహేష్ బాబు తెలిపారు. నేషనల్ హీరో సినిమా ఇది, గౌరవంగా భావిస్తున్నాను 'మేజర్' అనేది మన నేషనల్ హీరో సందీప్ ఉన్నికృష్ణన్ జీవితం ఆధారంగా తీస్తున్న చిత్రం. ఇలాంటి సినిమాలో భాగం అయినందుకు గౌరవంగా భావిస్తున్నాను. ఈ కథతో అడవి శేష్ చాలా కాలంగా ట్రావెల్ చేస్తున్నారు. అతడు ఆ పాత్రకు పర్ఫెక్టుగా సెట్టవుతాడు. నేను కూడా అతడిని ఆ పాత్రలో చూడాలనుకుంటున్నాను. అందుకే ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వామ్యం కావడం జరిగింది. నా మనసుకు దగ్గరైన చిత్రం 'మహర్షి' 'మహర్షి' సినిమా నా హృదయానికి చాలా దగ్గరైన చిత్రం. ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాం. నా కెరీర్లో ఇది ల్యాండ్ మార్క్ మూవీ అవుతుంది. వంశీ పైడిపల్లి సినిమాను చాలా బాగా హ్యాండిల్ చేస్తున్నాడు. ఇది ఎవరికైనా సాధ్యమే నన్ను అందరూ ఇప్పటికీ 30 ఏళ్ల కుర్రాడిలా కనిపిస్తున్నారని అంటున్నారు. ఇందులో అద్భుతం ఏమీ లేదు. ఆహారం, వ్యాయామం విషయంలో డిసిప్లిన్‌గా ఉంటూ హెల్దీ లైఫ్ స్టైల్ మెయింటేన్ చేయడం, పాజిటివ్ థింకింగ్, పాజిటివ్ లివింగ్ ఉంటే ఇది ఎవరికైనా సాధ్యమే రాజకీయాలు అర్థం కావు నాకు రాజకీయాలు అర్థం కావు. అందుకే వాటికి వీలైనంత దూరంగా ఉంటాను. మన రాష్ట్రాన్ని, దేశాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపే లీడర్స్ కావాలని కోరుకుంటాను. నాకు యాక్టింగ్ అంటే ఇష్టం. ఈ పని మాత్రమే నేను చేయగలను. ఎప్పటికీ సినిమాల్లోనే కొనసాగుతాను. అభిమానుల పట్ల కృతజ్ఞతతో ఉంటా నాపై ఇంత అభిమానం, ప్రేమ చూపిస్తున్న అభిమానుల పట్ల ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను. నా కుటుంబం, అభిమానుల వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నానని నమ్ముతాను... అని మహేష్ బాబు చెప్పుకొచ్చారు.

రక్షణ మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

# జై హింద్

## లైంగిక సమానత్వంపై ప్రధానమంత్రి వాగ్దానం సాకారమైంది

### సాయుధ దళాలలో మహిళా అధికారులకు శాశ్వత కమీషన్

ఈ చర్య భవిష్యత్తులో మహిళా ఔత్సాహికులకు పూర్తి కాల - సర్వీసు అవకాశాన్ని అందించడంతో పాటు, త్రివిధ సైనిక దళాలలోని మహిళా అధికారుల కెరీర్లో ఓ మంచి మలుపు తీసుకొస్తుంది

- భారత సైనిక దళం - మహిళలను షార్ట్ సర్వీస్ కమీషన్ కోసం తీసుకున్న మొత్తం పది బ్రాంచ్‌లలోని నిర్దిష్ట, పోస్టులలో మహిళా అధికారులకు శాశ్వత కమిషనన్.
- భారత నావికా దళం - సముద్రంలోనికి వెళ్లని అన్ని బ్రాంచ్‌లు/ కేడర్/స్పెషలైజేషన్లలో మహిళా అధికారులకు ఓ అవకాశం
- భారత వైమానిక దళం - ఫైటర్ పైలెట్లతో సహా అన్ని బ్రాంచ్‌లలో ఇప్పుడు మహిళా అధికారులకు ప్రవేశం ఉంది.

davp 10101/13/0002/1819

"సాయుధ దళాలలోని మహిళా అధికారులకు ఒక పారదర్శకమైన ప్రక్రియ ద్వారా శాశ్వత కమీషన్ ఇవ్వబడుతుంది."

- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,
15 ఆగస్టు 2018



" యూనిఫామ్‌లో ఉన్న మహిళలకు సాధికారత "